క్లుప్తంగా

విద్యుత్‌కు అంతరాయం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని 11కేవీ రాఘవేంద్రనగర్‌కాలనీ ఫీడర్ పరిధిలో చెట్లకొమ్మల తొలగింపు కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సుధాకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లలితానగర్, కాళ్లకుంట కాలనీలలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

నేడు మిరుదొడ్డిలో తెప్పోత్సవం



మాట్లాడుతున్న రాజగోపాలాచార్యులు

మిరుదొడ్డి(దుబ్బాక): ధనుర్మాసోత్సవాల సందర్భంగా స్థానిక సీతారామచంద్రస్వామి తెప్పోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు అప్పన్‌కందాడై రాజగోపాలాచార్యులు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మూల విగ్రహాలను ఊరేగించి అనంతరం స్థానిక పెద్దచెరువులో వైభవంగా తెప్పోత్సవం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పార్థసారథి, మల్లేశం, నాయకులు రాజేశ్, అంజిరెడ్డి, శ్రీనివాస్, యాదాకృష్ణ, మల్లయ్య, బాబు, రవి, రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం

వర్గల్(గజ్వేల్): ఎమ్మార్పీఎస్ మండల నూతన కార్యవర్గ ఎన్నిక బుధవారం జరిగింది. ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మైసరాములు, జిల్లా కమిటీ సభ్యుడు ఆంజనేయులు, మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర నాయకులు ఉప్పరపల్లి నాగభూషణం, నవీన్ కుమార్, మాజీ జెడ్పీటీసీ పోచయ్య సమక్షంలో వర్గల్‌లో సమావేశం నిర్వహించారు. మండల కమిటీ అధ్యక్షుడిగా అవుసులపల్లి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులుగా కె.వెంకట్, అంకని పోచయ్య, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము పరశురాములు, కోశాధికారిగా ద్యాగ స్వామి, కార్యదర్శులుగా కొమ్ము గణేశ్, రామస్వామి నాగరాజు, ప్రచార కార్యదర్శిగా గసిక వెంకట్, ఆనందం, బురుగుపల్లి నర్సింహులు, అయ్యగల్ల నందకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



చెక్కులను అందజేస్తున్న కిరణ్‌కుమార్

మద్దూరు(హుస్నాబాద్): సీఎం సహాయనిధి నిరుపేదల ఆరోగ్యానికి వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపూరి కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో పలువురికి మంజూరైన చెక్కులను బుధవారం ఆయన అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంఠరెడ్డి జనార్దన్‌రెడ్డి, నాయకులు శౌకత్‌అలీ, ముంతాజ్, రాంబాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

మిరుదొడ్డి(దుబ్బాక): మల్లన్న బండ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి-జంగపల్లి శివారులోని మల్లన్న బండపై మంగళవారం జరిగిన జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి కొండా సురేఖ సహకారంతో ఆలయ సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.25లక్షల నిధులను మంజూరు చేయించినట్టు చెప్పారు. అలాగే తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్‌స్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి కమలాకర్, నాయకులు శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, సుమలత, శ్రీధర్ పాల్గొన్నారు.

రెయిలింగ్ కూల్చివేతపై ఫిర్యాదు

సిద్దిపేటజోన్: జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ భావిష్ఖానా పుల్ వద్ద నిర్మాణంలో ఉన్న ఒక భవన యజమాని నిబంధనలు అతిక్రమించి బ్రిడ్జి రెయిలింగ్ కూల్చివేతపై అధికారులు బుధవారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పండుగ సెలవుల నేపథ్యంలో రెయిలింగ్‌ను తొలగించే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్, రోడ్డు భవనాల శాఖ అధికారులు వేర్వేరుగా సంబంధిత భవన యాజమానిపై ఫిర్యాదులు చేశారు.



గజ్వేల్: ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ముగ్గులను పరిశీలిస్తున్న నర్సారెడ్డి తదితరులు



వర్గల్(గజ్వేల్): రంగవల్లులు తీర్చిదిద్దుతున్న మహిళలు

సంక్రాంతి సంబురాలు

సంక్రాంతి సంబురాలు మంగళవారం అంబరాన్నంటాయి. పడతుల మునివేళ్ల నుంచి జాలువారిన ముగ్గులు వాకిట్లో రంగుల హరివిల్లులయ్యాయి. పిల్లలు, యువకులు ఎగురవేసిన పతంగులు కేరింతలయ్యాయి. పలు చోట్ల నిర్వహించిన ముగ్గుల పోటీలలో మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడాపోటీల్లో యువత ప్రతిభ చూపారు. నిర్వాహకులు, నాయకులు విజేతలకు బహుమతులు అందజేశారు.



నంగునూరు(సిద్దిపేట): పాలమాకులలో రంగవల్లివేస్తున్న యువతి



బెజ్జంకి(సిద్దిపేట): ట్రాఫిక్ నిబంధనలపై వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న పోలీసులు



దుబ్బాకలో గంగిరెద్దుల వారు..



మిరుదొడ్డి(దుబ్బాక): వాకిట్లో రంగవల్లి



మిరుదొడ్డి(దుబ్బాక): ముగ్గులు వేస్తున్న చిన్నారులు



గజ్వేల్‌రూరల్: బొమ్మరింటిలో చిన్నారులు

రైతుకూలీలకు భరోసా అందజేయండి

డీబీఎఫ్ రాష్ట్ర నేత ఏగొండస్వామి

దుబ్బాకటౌన్/గజ్వేల్‌రూరల్: వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకాన్ని వర్తింపచేయాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి డిమాండ్ చేశారు. రాయపోల్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎకరంలోపు భూమి ఉన్న రైతులు 24.57 లక్షల మంది ఉన్నారన్నారు. 5-10 గుంటల భూమిఉన్న రైతులను అనర్హులుగా పరిగణిస్తే దాదాపు 24లక్షల కుటుంబాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని వాపోయారు. ఎకరంలోపు భూములున్న రైతులకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకం వర్తింపజేసి రైతు కూలీలందరికీ రూ.12వేలు ఇవ్వాలని



మాట్లాడుతున్న ఏగొండ స్వామి

కోరారు. అలాగే ఉపాధిహామీలో కనీసం 20 పనిదినాలు ఉండాలనే నిబంధన వల్ల చాలామంది నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు చిన్న మల్లయ్య, నాగరాజు, రాజు, దేవయ్య తదితరులున్నారు.

సదుపాయాలు కల్పించడంలో విఫలం

సీపీఎం నేత సత్తిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సత్తిరెడ్డి

కొమురవెల్లి(సిద్దిపేట): మల్లికార్జునస్వామి ఆలయంలో భక్తులకు మౌలికసదుపాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి ఆరోపించారు. మండల కార్యదర్శి రవీందర్ అధ్యక్షత మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 19 నుంచి ప్రారంభంకానున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, వారికి కావాల్సిన వసతుల కల్పనలో ఆలయ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నరని మండిపడ్డారు. వెంటనే అధికారులు స్పందించి ఏర్పాట్లు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తేలు ఇస్తారి, సాయిలు, భిక్షపతి, భరత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి రాష్ట్ర మహాసభలు

మద్దూరు(హుస్నాబాద్): సంగారెడ్డిలో ఈనెల 25 నుంచి 28 వరకు జరగనున్న పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కమిటీ సభ్యుడు చొప్పరి రవికుమార్ పిలుపునిచ్చారు. దూల్మిట్టలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు సభలను జయప్రదం చేయాలని కోరారు. రాజు, కాశిరాములు, రమేశ్, రాజు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

'అపూర్వ'సమ్మేళనం

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని మాచాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2008-09లో పదో తరగతి చదువుకొన్న పూర్వవిద్యార్థులు బుధవారం కలుసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వారంతా వచ్చి చిన్ననాటి మిత్రులతో రోజంతా సరదాగా గడిపారు. అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు.

కేంద్ర మంత్రి పరామర్శ



మాట్లాడుతున్న బండి సంజయ్

హుస్నాబాద్: పట్టణంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను కేంద్ర మంత్రి బండి సంజయ్ బుధవారం పరామర్శించారు. ఆర్‌ఆర్‌ఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పూర్వ ప్రచారక్ చిట్టి గోపాల్‌రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంతో మందికి విద్యను అందించిన గోపాల్‌రెడ్డి మరణం బాధాకరమన్నారు. అనంతరం బీజేపీ నాయకుడు శ్రీధర్‌గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు.

కేబుల్ వైర్లు చోరీ



కట్ చేసిన వైర్లను చూపుతున్న రైతులు

దుబ్బాకరూరల్: వ్యవసాయ బోరుబావుల వద్ద విద్యుత్ వైర్లు చోరీ చేసిన ఘటన మండలంలోని రాజక్కపేటలో బుధవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొమటిరెడ్డి మోహన్‌రెడ్డి, కొమటిరెడ్డి చంద్రారెడ్డి వ్యవసాయ బోరు బావుల వద్ద రాత్రివేళ గుర్తు తెలియని వ్యక్తులు కేబుల్ వైర్లు ఎత్తుకెళ్లారు. రైతులు బుధవారం గమనించారు. తమ పొలాలకు నీరందని పరిస్థితి నెలకొందని వాపోయారు.

వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

చేర్యాల(సిద్దిపేట): పట్టణ పరిధిలోని 4వ వార్డుకు చెందిన ఎండీ సయ్యద్ కూతురు వివాహానికి కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్‌చార్జి అంబాల బుచ్చిరాములుగౌడ్ బుధవారం రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, నాయకులు ఖాజా, వెంకటేశం తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **కుటుంబానికి అండగా ఉంటాం**

గజ్వేల్‌రూరల్: అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబానికి అండగా ఉంటామని డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి భరోసా ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ(సింగారం)కి చెందిన గూడూరి మల్లేశం ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నర్సారెడ్డి బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రాములు బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.

◆ **సీఎంకు నాయకుల శుభాకాంక్షలు**

బెజ్జంకి(సిద్దిపేట): హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, పార్టీ మండల అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, నాయకులు గోపు మల్లారెడ్డి, మహేశ్, శ్రీనివాస్‌రెడ్డి, జహంగీర్ తదితరులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

◆ **కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ నేతలు**

బెజ్జంకి(సిద్దిపేట): కేంద్రహోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌ను ఆపార్టీ మండల నాయకులు మంగళవారం కలిసి శాలువాతో సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షుడిగా నియామకమైన కొలిపాక రాజును ఆయన అభినందించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, అజయ్ వర్మ, బుర్ర మల్లేశం తదితరులున్నారు.

◆ **మంత్రిని కలిసిన గౌడసంఘం నేతలు**

వర్గల్(గజ్వేల్): మండల పరిధిలోని గౌరారం గౌడసంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను బుధవారం కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సంఘ నాయకులు పల్లె బాల్‌నర్సయ్యగౌడ్, భానుప్రసాద్‌గౌడ్, నర్సింహులుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

◆ **క్యాలెండర్ ఆవిష్కరణ**

కొండపాక(గజ్వేల్): మండల పరిధి దుద్దెడలోని స్వయంభు దేవాలయ ప్రాంగణంలో ట్రస్టు చైర్మన్ మంచాల శ్రీనివాస్ బుధవారం వార్షిక బ్రహ్మోత్సవాల క్యాలెండర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 24, 25, 26వ వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణలో భాగంగా 25న స్వామివారి కల్యాణం కోసం ఏర్పాట్లను ముమ్మరం చేశామన్నారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు శ్రీనివాస్, చిన్న శ్రీనివాస్, గోనె శ్రీనివాస్, వడ్లకొండ శ్రీనివాస్, పెద్ది కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

◆ **18వ సారి రక్తదానం**

గజ్వేల్‌రూరల్: పట్టణానికి చెందిన నవ్య ప్రసవం కోసం మెడిసిటీ ఆసుపత్రిలో చేరింది. ఆమెకు ఓ నెగిటివ్ రక్తం అవసరమని వైద్యులు చెప్పారు. విషయం తెలుసుకున్న కరుణాకర్ రక్తదానం చేశారు.

కర్కశంగా వ్యవహరించడం దారుణం

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక: రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడవలసింది పోయి ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించడం దారుణమని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సంక్రాంతి పండుగ రోజున హైదరాబాద్‌లో ఆయనను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పండుగపూట తనను హౌస్ అరెస్టు చేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. తాను ధర్నాలు, ఆందోళనలు చేయడంలేదని, పండుగకు కూడా నియోజకవర్గానికి వెళ్లవద్దా? ఇదెక్కడి అన్యాయమని ప్రశ్నించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత దుర్మార్గంగా వ్యవహరించడం సరైందికాదన్నారు. పాలనను గాలికొదిలి కేవలం ప్రతిపక్షాలను వేదించడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని విమర్శించారు. తమకు ఇలాంటి నిర్బంధాలు కొత్తకాదని, తెలంగాణ ఉద్యమంలో ఇంత కంటే ఎక్కువ అరెస్టులు, గృహనిర్బంధాలు ఎదుర్కొన్నామన్నారు. ఇలాంటి ఘటనలతో మమ్మల్ని ప్రజల నుంచి దూరం చేయలేరని చెప్పారు.



పోలీసులతో మాట్లాడుతున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి

సంక్షేమ పథకాల ఎంపికకు సర్వే

- 22 నుంచి గ్రామసభలు
- జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వెంకటరెడ్డి



హుస్నాబాద్‌రూరల్: మాట్లాడుతున్న వెంకటరెడ్డి

హుస్నాబాద్‌రూరల్: ప్రభుత్వం 26నుంచి అమలు చేసే సంక్షేమ పథకాలైన రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి వాటికి అసలైన అర్హులను ఎంపిక చేయడానికి అధికారులు గ్రామాల్లో సర్వే చేపట్టాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వెంకటరెడ్డి ఆదేశించారు. బుధవారం సంక్షేమ పథకాల అమలు, సర్వేపై మండల పరిషత్ సమావేశ హాలులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు పథకాల అమలుకు నాలుగుశాఖలకు చెందిన అధికారులతో నాలుగు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓ, మండల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో సర్వే బృందాలు 16 నుంచి 21 వరకు గ్రామాల్లో తిరిగి అర్హులను గుర్తిస్తాయని చెప్పారు. సర్వే పూర్తిచేసి 22 నుంచి 24వరకు గ్రామసభలు నిర్వహిస్తారని తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపీఓ రమేశ్, మండల వ్యవసాయ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయి అధికారులకు శిక్షణ

మద్దూరు(హుస్నాబాద్): రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అర్హులను గుర్తించే గ్రామస్థాయి అధికారులకు ప్రత్యేక అధికారి రాధిక మద్దూరులో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తుదారుల్లో అసలైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు.

అర్హులను గుర్తించాలి: బాబునాయక్

దుబ్బాకటౌన్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిజమైన అర్హులకు వర్తింపచేసే విధంగా అధికారులు కృషిచేయాలని రాయపోల్ మండల ప్రత్యేక అధికారి బాబునాయక్ పిలుపునిచ్చారు. ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎంపీడీఓ బాలయ్య, తహసీల్దార్ దివ్య, ఎంపీఓ శ్రీనివాస్, ఎంఏఓ నరేశ్, ఏపీఓ రాములు తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలిస్తే చర్యలు తప్పవు



దుబ్బాకటౌన్: అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ గంగరాజు



వర్గల్(గజ్వేల్): సింగాయపల్లిలో ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పోలీసు అధికారులు పలుచోట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు, స్థానికులకు ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించారు. హెల్మెట్‌లు తప్పనిసరిగా ధరించాలని, మైనర్‌లకు వాహనాలను ఇవ్వొద్దని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపవద్దని చెప్పారు.

- పోలీసు అధికారుల హెచ్చరిక
- ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

దుబ్బాకటౌన్/వర్గల్(గజ్వేల్)/నంగునూరు(సిద్దిపేట)/బెజ్జంకి(సిద్దిపేట): దుబ్బాక లచ్చపేటవార్డులో ఎస్ఐ గంగరాజు మాట్లాడారు. ప్రొబేషనరీ ఎస్ఐ కీర్తిరాజు, సిబ్బంది భిక్షపతి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు. వర్గల్ మండలం సింగాయపల్లిలో ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ నిబంధనలు పాటించకుంటే కేసులు నమోదు చేస్తామన్నారు. డ్రైవర్లు విధిగా లైసెన్సు తదితర డాక్యుమెంట్లు కలిగిఉండాలన్నారు. నంగునూరులో రాజగోపాల్‌పేట ఎస్ఐ ఆసిఫ్ మాట్లాడారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా బెజ్జంకి క్రాసింగ్‌లో ఎస్ఐ కృష్ణారెడ్డి మాట్లాడారు. రాంగ్‌రూట్‌లో వెళ్లడం ప్రమాదకరమన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుకుంటూ వాహనాన్ని నడపవద్దని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

చేర్యాల(సిద్దిపేట)/సిద్దిపేటకమాన్/సిద్దిపేటరూరల్: చేర్యాల మార్కెట్ చౌరస్తాలో సీఐ ఎల్.శ్రీను మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ క్రిస్టోఫర్, ఎస్ఐ పి.నిరేష్‌తో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనదారులు రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సిద్దిపేటలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్‌రెడ్డి మాట్లాడారు. వన్‌టౌన్, టూటౌన్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడ్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ అపూర్వరెడ్డి మాట్లాడారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

సహకార సంఘం వైస్ చైర్మన్ ముకుందంరెడ్డి

అక్కన్నపేట(హుస్నాబాద్): క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని కట్కూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ భూపతి ముకుందంరెడ్డి అన్నారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో కట్కూర్, చాపగానితండా, దుబ్బుతండాల పరిధిలో సుమారు పదిజట్లు పోటీపడ్డాయి. ప్రథమ స్థానంలో కోతివాడ కింగ్స్ టీం, రాజుతండా టీం రెండో స్థానంలోను నిలిచింది. విజేతలకు ఆయన బహుమతులను అందజేశారు. రాజు, క్రాంతికుమార్, జితేందర్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, రజనీకాంత్, రాంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక, శారీరక వికాసం

కొమురవెల్లి(సిద్దిపేట)/చిన్నకోడూరు(సిద్దిపేట)/తొగుట(దుబ్బాక) /మిరుదొడ్డి(దుబ్బాక): కొమురవెల్లి మండలంలోని అయినాపూర్‌లో మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడలను ఎస్ఐ రాజు, మర్రిముచ్చాల గ్రామంలో తురాయి నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రారంభించారు. మల్లన్న ఆలయ ధర్మకర్త అంజిరెడ్డి, శ్రీనివాస్, కనుకరాజు తదితరులు పాల్గొన్నారు. చిన్నకోడూరు మండల పరిధిలోని ఇబ్రహీంనగర్, చంద్లాపూర్ గ్రామాల్లో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సమావేశంలో మాజీ ఎంపీపీ మాణిక్యరెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. తొగుట మండలంలోని ఎల్లారెడ్డిపేటలో వాలీబాల్ పోటీలను ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్, కుర్మ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవునూరి పోచయ్య ప్రారంభించారు. ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.3వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.2వేలు వారు అందజేశారు. అదేవిధంగా మిరుదొడ్డి మండల పరిధిలోని ధర్మారంలో డీపీఎల్ క్రికెట్ టోర్నీ ముగియడంతో విజేతలకు నగదు పురస్కారంతో పాటు, ట్రోఫీలను బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి ప్రదానం చేశారు. టోర్నీ నిర్వాహకుడు యాదగిరి, నరేశ్, రాజేశం పాల్గొన్నారు.



అక్కన్నపేట(హుస్నాబాద్): క్రీడాకారులకు బహుమతి అందజేస్తున్న ముకుందంరెడ్డి

దేశ సమైక్యతలో భాగస్వాములుకండి

మిరుదొడ్డి(దుబ్బాక): దేశ సమైక్యతలో యువత భాగస్వాములు కావాలని ఎస్ఐ బోయిని పరశురాములు కోరారు. ఆర్మీ డే సందర్భంగా నైపుణ్య ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం దేశ సమైక్యతపై యువతకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సేవలో భాగస్వాములు కావాలంటే ఆర్మీలో చేరాలన్నారు. కార్యక్రమంలో నైపుణ్య ఆర్గనైజేషన్ చైర్మన్ ఐలయ్య, మాజీ ఎంపీటీసీ భైరయ్య, బీఆర్‌ఎస్ నాయకులు కుమార్, సుధాకర్, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.